నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 19 అక్టోబర్ 2023 www.navatelangana.com

మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి రామన్నతోనే సాధ్యం

• విశ్రాంత విద్యాధికారి జీ లక్ష్మీనారాయణ



నర్వ : మక్తల్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమనేది చిట్టెం రామన్న తోనే సాధ్యమని బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు,విశ్రాంత మండల విద్యాధికారి జీ లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి, అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో సమక్షంలో గురువారం గులాబీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే చిట్టెం,రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్‌లు లక్ష్మీనారాయణ ను కండువా కప్పి సాధారణంగా బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తూ ఎన్నికల్లో రామ్మోహన్ రెడ్డి గెలుపునకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఐసీఐసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన



హన్వాడ : మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో ఐసీఐసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసీఐసీ ఫౌండేషన్ రవికుమార్ మాట్లాడారు. రైతులు వ్యవసాయ పనిముట్లు జట్టుగా ఉండి పొందవచ్చని సూచించారు ధాన్యాన్ని ఆరబెట్టేందుకు తాడ్పాలీలు సబ్సిడీతో పొందవచ్చని సూచించారు. వ్యవసాయ పనిముట్లు నీటి కుంటలు బోరు రీఛార్జి గుంటలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వసంత శ్రీనివాస్ ఉప సర్పంచ్ విజయసింహారెడ్డి నాయకులు యాదయ్య గోపాల్ రెడ్డి అంజలి రెడ్డి కేశవులు వల్లూరి అంజయ్య కురుమూర్తి గౌడ్ బాలయ్య పెంటయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు

పాలమూరులో పాగా వేసేదెవరో..?

- అభివృద్ధి పేరుతో హల్చల్ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- కాంగ్రెస్ నుంచి యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి టికెట్ ఖరారు
- పాత నాయకులు మద్దతు ఇస్తారో లేదో చూడాలి
- బీజేపీ నుంచి ఖరారు కానీ టికెట్
- పాలమూరుపై ఉమ్మడి జిల్లా ప్రజల చూపు







నవ తెలంగాణ - మహబూబ్ నాగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబబ్‌నగర్ నియోజకవర్గంలో ఈ సారీ పాగా వేసేది ఎవరని పలువురు చర్చించుకుంటున్నారు. అభివృద్ధి పేరుతో హల్‌చల్ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పై పలు విమర్శలు లేకపోలేదు. అత్యధిక సామాజిక వర్గం కలిగిన బీసీలు ఎటువైపు ఉంటే అటువైపే విజయం ఖాయం అని తెలుస్తోంది. అఫిడవిట్ ట్యాంపరింగ్ భూ సెటిల్మెంట్లు చేశారన్న అనేక విమర్శలు ఉన్నప్పటికీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పై ప్రజాధరణ తగ్గలేదన్నది నిర్వివాద అంశం. ఆయనికి బీసీ క్యాడర్ క్రమంగా దూరమవుతుందని, నియంతృత్వ విధానాలను అమలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా కేంద్రమైన మహబూబ్‌నగర్ పట్టణంలో శ్రీనివాస్ గౌడ్ కు బాగా వ్యతిరేకత ఉందని, ఆయన దగ్గర ఉండి అనేక కార్యక్రమాలు చేస్తున్న వారు సైతం క్రమంగా దూరం అవుతున్నారని, అధికారులను గౌడ సామాజిక వర్గానికి చెందిన వారిని నియమిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. ముఖ్యంగా తన తమ్ముడు శ్రీకాంత్ షాడో ఎమ్మెల్యేగా అన్ని పనులు తానే చూసుకుంటున్నారని సమీప నాయకులు సైతం ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం . వచ్చే ఎన్నికల్లో బీసీ క్యాడర్ మీదనే శ్రీనివాస్ గౌడ్ గెలుపోటములు ఆధారపడి ఉన్నాయి. ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డినీ ప్రకటిస్తున్నట్లు తెలిసింది. గతంలో రెండు సంవత్సరాలు ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా గెలి చారు. ఎలాంటి వివాదాలు లేకుండా నిజాయి తీగా విధులు నిర్వహించారనే అభిప్రాయం. అవి నీతి అక్రమాలు భూకబ్జాలకు తావు లేకు ండా కుల మతాలకతీతంగా అందరిని ప్రేమతో చూసేవారని నాయకులు చెబుతున్నారు. మొ న్నటి వరకు కాంగ్రెస్ నుంచి మాజీ డీసీసీ అధ్యక్షులు ఒబేదుల్లా కోత్వాల్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సంజీవ్ ముదిరాజ్ ఎన్ పీ వెంకటేశ్ టికెట్ ఆశించారు. ప్రజాదరణ ఉందన్న కారణంతో ఎన్ పీ వెంకటేష్ కు అవకాశం ఇచ్చారు. అయితే టికెట్లు ఆశించిన సీనియర్లు ఏ మేరకు గెలుపు కోసం కృషి చేస్తారో వేచి చూడాల్సిందే. సంజీవ్ ముదిరాజ్ 20 ఏళ్లుగా కాంగ్రెస్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడు. ఎంపీ వెంకటేష్ ఇటీవల కాంగ్రెస్ లో చేరినప్పటికీ గతంలోనూ ఆయన కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. సీనియర్లను కాదని జూనియర్లకు అవకాశం ఇవ్వడం పట్ల కాంగ్రెస్ శ్రేణులే కాక ఓటర్లు సైతం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

బీజేపీ నుంచి ఏపీ జితేందర్ రెడ్డి లేక డీకే అరుణలలో ఎవరో ఒకరూ పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. జితేందర్ రెడ్డి బీజేపీ నుంచి ఒకసారి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఇతనికి పట్టణంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారితో మంచి సంబంధాలున్నాయి. అయితే బీఆర్ఎస్ లో ఉన్న సమయంలో పట్టణానికి ఆయన చేసింది ఏమి లేదనే విమర్శలు సైతం లేకపోలేదు. కాంగ్రెస్‌లో ఉండి ఎమ్మెల్యేగా గెలిచి సమాచార శాఖ మంత్రిగా ఉన్న డీకే అరుణ సైతం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేగా పోటీ చేయాలని అధిష్టానం చెబుతుంది. తను మాత్రం గద్వాల నుంచి పోటీ చేస్తానని ఆమె ఇప్పటికే ప్రకటించింది. ఈ మేరకు ఆమె గద్వాలలో ప్రచారం సైతం ప్రారంభించారు. రెండు రోజులలో ప్రకటించే లిస్టుల్లో ఎవరి పేరు ఉంటుందో చూడాలి మరి. పాలమూరుపై పట్టు సాధించడానికి బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ , బీజేపీలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బీసీ క్యాడర్ ముద్రతో గెలిచిన శ్రీనివాస్ గౌడ్ మరింత పట్టుదలతో మూడోసారి విజయం సాధించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కడ ఎర్ర సత్యం అనుచరుడిగా ఆయనకు పేరుంది. కాంగ్రెస్, బీజేపీ సైతం పాలమూరు దక్కించుకోవాలనే ప్రయత్నంలో అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని వెళ్తున్నారు. నోటిఫికేషన్ ప్రకటన రాగానే ప్రచారాలు మొదలుపెట్టిన రాజకీయ పార్టీలు ఎవరికీ వారు విమర్శనాస్త్రాలను ఎక్కుపెడుతున్నారు. ఇక్కడ కమ్యూనిస్టుల ప్రాబల్యం సైతం ఉంది. కార్మిక సంఘాలు, ఉద్యోగ, ప్రజా సంఘాలలో సైతం సీపీఎం దాని అనుబంధ సంఘాల వారున్నారు. ఆశాకార్యకర్తలు, అంగన్వాడీలు , మధ్యాహ్న భోజన కార్మికులు, హెల్త్ వర్కర్లు , పంచాయతీరాజ్ సిబ్బంది ఇలా అనేక రంగాలవారు సీపీఎం అనుబంధ సంఘాల్లో పనిచేస్తున్నారు. 2018 నవంబర్లో జరిగే ఎన్నికల్లో సీపీఎం దాని ప్రజాసంఘాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే



మహమ్మదాబాద్/ గండీడ్ : ఆశీర్వదించండి మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తానని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం దేశాయిపల్లి ఎక్స్ రోడ్ లో పల్లవి ఫంక్షన్ హాల్ లో మహమ్మదాబాద్, గండీడ్ మండలాల కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు భిక్షపతి, గండిడ్ మండల అధ్యక్షుడు పెంట్య నాయక్ అధ్యక్షతన ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ. పరిగి నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే 6 గ్యారంటీ పథకాలును నమ్మి ఆగం కావద్దని సూచించారు. బీఆర్ఎస్ బలహీన వర్గాల సమక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరో మారు గెలిపించా లన్నారు. ఎన్నికల తర్వాత గండీడ్, మహమ్మదాబాద్ రెండు మండలాలను మహబూబ్‌నగర్ జిల్లా నుంచి, వికారాబాద్ జిల్లాలో కలపడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గండిడ్, మహమ్మదాబాద్ మండలాల నుంచి కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి 800 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కొప్పుల అనిల్ రెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మి వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సర్పంచులు పెరికిటి వెంకటరామిరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రఘు యాదవ్, గోపాల్, నీలేష్, అంజిలయ్య, నాయకులు రామ్‌లాల్ , రాజేశ్వర్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

41 వార్డుల్లో కాంగ్రెస్ ప్రచారం



మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ శశాబ్ గుట్ట ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ప్రెసిడెంట్ అవేజ్ ఆధ్వర్యంలో 41వ. వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్. వచ్చి 41వ. వార్డులో ఉన్న ఓటర్లకు కాంగ్రెస్ ప్రకటి ంచిన 6.గ్యారెంటీలు ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడుందని ప్రశ్నించారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ సీసీ రోడ్లు నేను వేసినవే అని గుర్తు చేశారు. మహబూబ్ నగర్ ప్రజలు ప్రశ్నిస్తే వారిపైన కేసులు దాడులు మిగిలాయ్ అన్నారు. ఎక్కువ మొత్తంలో బీసీల పైనే కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. పేద మధ్యతరగతి వారికి మేలు చేసేలా స్కీమ్‌లు ఉండాలని అన్నారు. రాష్ట్రంలో 6.గ్యారెంటీలు ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అమలు అయ్యేలా చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ హయంలో ఎక్కడ కూడా న్యాయం కనబడుటలేదు అన్ని చెప్పుకొచ్చారు మాజీ ఎమ్మెల్యే. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందంటే నెరవేరుస్తుంది అన్నారు. మాత్రమే బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారని వారు చేసే పనులు వేరేలా ఉన్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు 100.రోజుల్లో అమలు చేస్తామని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర నిరుపేదలకు 6.గ్యారంటీలు అందరికీ అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో: బిక్కరి అనితామసుదన్ రెడ్డి, బెనహర్. లక్ష్మణ్ యాదవ్. అజ్మత్ అలీ. సాయి బాబా. చంద్ర శేఖర్. ఎర్రుల నాగరాజు. బండి మల్లేష్, దీపక్. ఆలిం,గులాం జహీర్. పీర్ సాదిక్. కిషన్ నాయక్. అలీ. కదీర్. మహ్మద్‌ఖాదర్. సల్మాన్. అజీజ్. మోయిజ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన.. ఉమ్మడి దొండ్లపల్లి వాసులు



రాజాపూర్ : మండలంలోని ఉమ్మడి దొండ్లపల్లి గ్రామపంచాయతీలోని చొక్కంపేట్, రాఘవపూర్, దొండ్లపల్లి, కొర్ర తండా, కుదినేపల్లి గ్రామవాసులు బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆదేశాల మేరకు.. భారీ ఎత్తున దాదాపుగా 40 తుఫానుల మేర, 200 బైక్లతో 2000 పైచిలుకు జనాభా సమీకరణతో జడ్చర్ల నియోజకవర్గంలోని సీఎం కేసీఆర్ సభకు భారీ ఎత్తున బయలుదేరారు. ఈ కార్యక్రమంలో చించోడ్ అభిమన్యు రెడ్డి , అభిమాన్యు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



బాలానగర్ : దసరా కానుకా బాలానగర్ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం దుస్తులను పంపిణీ చేశారు. గ్రామ శుభ్రత కోసం అహర్నిశలు పని చేస్తున్న సిబ్బందికి దసరా పండుగకు కొత్త దుస్తులు పంపిణీ చేయడంతో బాలానగర్ గ్రామ పంచాయతీ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. గామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి కార్మికులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

రాయికోడు గ్రామాన్ని.. దత్తత తీసుకున్న ఎన్జీవోస్ సంస్థ

నర్వ : నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశానుసారం నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని రాయికోడు గ్రామాన్ని విద్యాపరంగా అభివృద్ధి చేయుట కోసం ఎన్జీవోస్ స్వచ్ఛంద సంస్థ దత్తత తీసుకోవడం జరిగిందని ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ బీ రవి తెలిపారు. గురువారం సాయంత్రం 5 గంటలకు పాఠశాల ఆవరణలో అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి అవగాహన సదస్సుకు కలెక్టర్ తో పాటు ఎన్జీవోస్ సంస్థ ప్రతినిధులు హాజరవుతారని, గ్రామ పెద్దలు,విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.



అక్రమ అరెస్టులకు ఖండన

జడ్చర్ల: ముఖ్యమంత్రి కేసీఆర్ జడ్చర్లకు ప్రజా ఆశీర్వాద సభకు వస్తున్నందున్న బుధవారం ఉదయం ముందస్తు అరెస్ట్ చేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టీ. సత్యయ్య. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పోలె నాగరాజు, సుంకసారి కురుమూర్తి ఎస్ఎఫ్ఐ లను అరెస్టు చేసిన సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టీ. సత్యయ్య మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో కార్మికులకు విద్యార్థులకు ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అగ్రవర్ణ పేదలకు ఇచ్చిన మాటలు నిలుపోక పొగ జిత్తుల మారి నక్కలగా ఎత్తులు వేస్తూ జడ్చేర్ల కు ఏమి మొఖం పెట్టుకొని వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా బీ. ఆర్ అంబేద్కర్ కలిపించిన చట్టాలకు లోబడి శాంతియుతంగా , గ్రామపంచాయతీ కార్మికులు మున్సిపల్ ,కార్మికులు ఆశా వర్కర్లు, అంగన్వాడీ, మధ్యాహ్నం భోజనం,సెకండ్ ఏఎన్ఎం, విద్యార్థులు, ఉద్యమాలు ,పోరాటాలు సమ్మెలుచేస్తుంటే పోలీసుల తో ముందస్తు అరెస్టులు చేయించడం సరికాదన్నారు. అరెస్టులతో ఉద్యమలను అపలేరని, గతంలో చంద్రబాబు నాయుడు సీఎం ఉన్నప్పుడు వాటర్ ఫిరంగ్‌లతో అణిచి వేయలని చూశారని, ఈ రోజు ఊచలు లెక్క పెడుతున్నాడని అదే గతి సీఎం కేసీఆర్‌కు పడుతుందని అన్నారు.

ఫార్మసీ చట్టం అమలుతోనే ఉపాధి అవకాశాలు

– సరోజినీ రాములమ్మ ఫార్మసీకాలేజ్ ప్రిన్సిపాల్



మహబూబ్‌నగర్ : ఫార్మసీ యాక్టు అమలు తో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని మూన్ రే ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కోటేశ్వరి అన్నారు. బుధవారం ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీచేస్తున్న ఏ . సంజయ్ రెడ్డి, కుమార్‌ల ఎన్నికల ప్యానల్ అభ్యర్థులు కలశాలలో సమావేశం నిర్వహిఓచారు. ఈ సందర్భంగా కలశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఫార్మసీ యాక్ట్‌ను క్షేత్రస్థాయిలో అమలు చేస్తే ఫార్మాసిస్టులందరికీ ప్రయోజనం చేకూరుతుందన్నారు. కౌన్సిల్ సేవలను మరింత సులభతరం చేయాలన్నారు. పానెల్ సభ్యుడు కుమార్ మాట్లాడుతూ ఏ.సంజయ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ ను ఏర్పాటు చేయటానికి రాష్ట్రంలో మంత్రులు, శాసనసభ్యుల సహకారంతో గుంటూరులోని ఫార్మసీ కౌన్సిల్‌ను హైదరాబాద్ కు తీసుకు రాగలిగారని, ఇందుకోసం ముఖ్యమంత్రిని కలిసి కోరగానే కౌన్సిల్ ఏర్పాటు చేసిందని అన్నారు. కౌన్సిల్ ఎన్నికల్లో తమను గెలిపిస్తే ఫార్మసీ షాపుల్లో ఫార్మసిస్టులకు కనీస వేతనం ముప్పై వేలు ఇప్పిస్తామన్నారు. మా పానెల్ సభ్యులు ఏ . సంజయ్ రెడ్డి క్రమ సంఖ్య 3, కుమార్ 36, డాక్టర్ మహాలక్ష్మి 37, పి సందీప్ 58,సురేష్ ఆనంద్ 63, వి. భాస్కర్ రావు 75 సభ్యులకు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఫార్మసీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం

నర్వ : నారాయణపట జిల్లా నర్వ మండల పరిధిలోని పాతర్చేడ్ గ్రామం లో నిర్మించిన మాదాసి కుర్వ కమ్యూనిటీ హాల్‌ను బుధవారం కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఏకతాటి పై ఉండి మాదాసి కురుమ సోదరుల ఆధ్వర్యం లో అన్ని హంగు లతో సరికొత్త కమ్యూనిటీ భవనాన్ని నిర్మించుకోవడం చాలా సంతోషకరం అన్నారు. కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం కృషి చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చెన్నయ్య తో పాటు కాంగ్రెస్ పార్టీ నర్వ మండల ఉపాధ్యక్షుడు శరణ్ , నాయకులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వివేకవర్ధన్ రెడ్డి, అశోక్‌గౌడ్, జనరల్ సెక్రెటరీ లంకాల మహేష్, గ్రామ పెద్దలు రంగప్ప, రాణి బాలురజ్, కల్వల్ వెంకటయ్య, నర్సింహులు, అశోక్, రవి, నర్సింహులు కదుమురు నర్సింహులు, బాల్‌రాజ్, కొండన్న, మన్యం పాల్గొన్నారు.



జడ్చర్ల అభివృద్ధికి హామీల వర్షం



నవతెలంగాణ - జడ్చర్ల టౌన్ : ఉమ్మడి జిల్లాలో తొలి ఎన్నికల ప్రచారంగా బుధవారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ జడ్చర్ల అభివృద్ధికి హామీల వర్షం కురిపించారు. ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే జడ్చర్లను ఐటీ హబ్ గా తీర్చిదిద్దే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. జడ్చర్ల శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 60 కిలోమీటర్ల దూరంలోనే ఉండడం 45 నిమిషాల ప్రయాణం మాత్రమే అని బ్రహ్మాండమైన అభివృద్ధిని జడ్చర్లలో చూపిస్తానన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కోరిన కోరికలు కేవలం చిన్నపాటివేనని వాటిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నాతోపాటు ఉద్యమ ప్రారంభం నుంచి నా వెంటే నడిచారని లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపి ంచాలని ప్రజలంతా ఆశీర్వాద సభలో ఆశీర్వదించాలని కోరారు. అంతకు ముందు జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జడ్చర్లలో గత పాల కుల హయంలో నియోజకవర్గంలో 30 శాతం రోడ్ల నిర్మాణం జరిగితే మన ప్రభుత్వ హయాంలో గ్రామ గ్రామాన ఊరూరా 100 శాతం బీటీ రోడ్ల నిర్మా ణం జరిగిందని, నియోజకవర్గంలో ఉదండాపూర్ రిజర్వాయర్లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాన్ని త్వరితగతిని ఇప్పిం చాలని కోరారు. ముఖ్యమంత్రి అండతో జడ్చర్లను అభివృద్ధి చేయడంతో నియోజకవర్గ కేంద్ర పట్టణం బాగా విస్తరించిందని, దీనికిగాను రూరల్ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అవసరం ఉందని ప్రభుత్వం ఏర్పాటు చేయగానే వాటిని మంజూరు చేయించాలని విన్నవించారు. ఆశీర్వాద సభకు విచ్చేసిన ముఖ్యమంత్రికి జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికినందుకు ప్రజలకు, ఆశీర్వదించడానికి వచ్చిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

లక్ష్మారెడ్డి నికార్సైన నాయకుడు..
ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రశంసా

జడ్చర్ల : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పట్టుదల గల నాయకుడని ఉద్యమంలో తన వెంటే ఉంటూ తాను రాజీనామా చేసిన భయపడకుండా వెనకడు వేయకుండా రాజీనామా సమర్పించిన నికార్సైన నేత సి. లక్ష్మారెడ్డి అని సీఎం కేసీఆర్ కొనియాడారు. జడ్చర్ల ప్రజాఆశీర్వాద సభలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిపై సీఎం కేసీఆర్ ప్రశంసల జల్లు కురిపించారు. నియోజకవర్గంలోని తండాలను పంచాయతీలు చేశామని సెజ్ ఏర్పాటుతో వేలాదిమందికి ఉపాధి దొరికిందని చెప్పారు. జడ్చర్లను అద్భుతంగా తీర్చిదిద్దే బాధ్యత తనదంటూ కేసీఆర్ చెప్పడంతో సభ ఒక్కసారిగా ఈలలతో హర్షధ్వానాలతో దద్దరిల్లిపోయింది. ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల పట్టణం రోజు రోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా పట్టణ జనాభా లక్ష వరకు ఉందని, ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు బైపాస్ రోడ్డును కూడా మంజూరు చేయాలని కోరడంతో సీఎం కేసీఆర్ స్పందిస్తూ ఎన్నికలు ముగిసిన తక్షణమే హామీలు అమలయ్యేలా చేస్తానని తెలిపారు. ఐటీ పరిశ్రమల హక్కుగా జడ్చర్ల హైదరాబాద్ కు జడ్చర్ల సమీపంలో ఉన్నందున జడ్చర్ల ను ఐటీ, పరిశ్రమల హబ్ గా మారుస్తామని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. త్వరలోనే ఉదండాపూర్ రిజర్వాయర్ కు నీళ్ల అందించి జడ్చర్ల నియోజ కవర్గంలో 1,50,000 ఎకరాలకు నీరందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

తప్పని తిప్పలు..

జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రజలకు తిప్పలు తప్పలేదు. నియోజక వర్గం నలువైపుల నుంచి సభా ప్రాంగణానికి రాకముందే రెండు కిలోమీటర్ల దూరంలో వాహ నాలు నిలిపివేయడంతో సమావేశానికి వచ్చిన ప్రజలు దాదాపు కిలోమీటర్ దూరం నుంచి నడవాల్సి వచ్చింది. ఏర్పాటు చేసిన స్థలం చిన్నగా ఉండడంతో కొంతమంది చుట్టుపక్కల ఉన్నచెట్లపై నిల్చుని ఉన్నారు. స్వాగతానికి నోచుకోని బోనాలు. ఆశీర్వాద సభకు విచ్చేయుచున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు పట్టణం నలువైపుల నుంచి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు చేసుకొని తీసుకుని రాగా వాటిని సభా ప్రాంగణం ముం దుకు తీసుకురాకుండా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడంతో ప్రజలు కాసింత నిరాశకు గురయ్యారు. ఎంతో ఉత్సాహంగా తీసుకువచ్చిన బోనాలను స్వాగతానికి నోచుకోకపోవడంతో మహిళలంతా అసహనంతో వెనుతిరిగారు.



అలనా పాలన లేని రైతు వేదికలు..

• గ్రామానికి కిలోమీటర్ దూరంలో స్మశాన వాటికలు • వృథాగా ప్రభుత్వ భవన సముదాయాలు





నవతెలంగాణ - బాలానగర్

ప్రభుత్వం ప్రజల కోసం ప్రయోగాత్మకంగా నిర్మించిన రైతు వేదికలు ఏ ఒక్కరోజు సమావేశాలు జరిగిన దాఖలు లేవు.. వేసిన తాళాలు వేసినట్లే ఏఈవోలు తెరిచిన పాపాన పోలేదు. ఊరికి అర కిలోమీటర్ దూరంలో ప్రభుత్వ స్థలంలోనే నిర్మించాలని ఒక్కొక్క రైతు వేదిక భవనానికి ప్రభుత్వం రూ. 20 లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఆగమేఘాల పైన రైతు వేదిక భవనాలు నిర్మించడంతో ఒక్క రైతుకు మూడు లక్షల నాలుగు లక్షల వరకు అదనంగా ఖర్చయింది ఆ ఖర్చు భరించలేక అప్పుల పాలైన కాంట్రాక్టర్ స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు నిధులు రాక కాంట్రాక్టర్లు సర్పంచులు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. బాలానగర్ మండలంలో పెద్దాయపల్లి. కీర్తి రెడ్డి పల్లి. పెద్ద రేవెల్లి. ఉడిత్యాల. మోతీగనాపూర్. గ్రామాలలో నిర్మించిన రైతు వేదికలో ఆలనా పాలన లేక నిరుపయోగంగా మారాయి. స్మశాన వాటికలు నిర్మించారు. ప్రారంభించారు ఒక శవాన్ని కూడా దహ నం చేసిన దాఖలాలు లేవు. బాలానగర్ మండలంలో ప్రభుత్వం భూముల ధరలు పెరగడంతో ప్రభుత్వ స్థలంలోనే స్మశాన వాటికలు నిర్మించి అక్కడ దహన సంస్కా రాలు చేయాలని సర్పంచులకు అధికారులకు , కార్యదర్శిలకు ఆదేశాలు ఇవ్వడంతో సర్పంచులు ఆగ మేఘాల పైన స్మశాన వాటికలు నిర్మించారు. నాటి నుంచి ఇప్పటివరకు ఒక్క స్మశాన వాటికలో కూడా శవాన్ని దహనం చేసిన దాఖలు లేదు ఎందుకు నిర్మించారో.. అర్థం కావడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు.ప్రతి గ్రామంలో ఎవరో ఒకరు చనిపోయినప్పటికీ వారి పెద్దల బొక్కల్లో కలవాలని పాతకాలం బొందల గడ్డపైనే శవాలను పూర్తి పెడుతున్నారు. కొత్త స్మశాన వాటి కలలో దహనం చేయలేదు మరికొన్ని గ్రామా లలో ఊరు బయట కంపచెట్లలో స్మశానవాటికలను ఏర్పాటు చేశారు. ఇంకా ప్రారంభోత్సవం కాలేదు.

జాతీయస్థాయి స్కాలర్షిప్‌కు కార్తీక్ ఎంపిక



వీపనగండ్ల : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన మండల మండల కార్తిక్ జాతీయస్థాయి స్కాలర్షిప్ కు ఎంపిక కావడం జరిగిందని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ రామ్ రెడ్డి ఒక ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 22 2322 23 విద్యా సంవత్సరం లో ద్వితీయ సంవత్సరం చేసిన ఎంపీసీ చేసిన ఎంపీసీ విద్యార్థి కార్తీక్ కేంద్ర ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ సంవత్సరం జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభ ప్రతిభ కనబరిచిన నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపిక కావడం జరిగిందన్నారు ఈ స్కాలర్షి ఈ స్కాలర్షిప్ ద్వారా ఇతనికి డిగ్రీ డిగ్రీ చదువుతున్నప్పుడు ప్రతి సంవత్సరం పదివేల చొప్పున మూడు సంవత్సరాలు 30 వేల రూపాయలు, మరియు పీజీ చదువుతున్నప్పుడు సంవత్సరానికి 20,000 చొప్పున రెండు సంవత్సరాలకు 40 వేల రూపాయలు, మొత్తం 70 వేల రూపాయలు స్కాలర్షిప్ కు అర్హత సాధించడం అభినందనీయమని ప్రిన్సిపల్ రామ్ రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని అభినందించారు.

సూపర్ మార్కెట్ ప్రారంభం



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ కేంద్రంలో నూతన సూపర్ మార్కెట్ గాంధీ చౌక్ నుండి బస్టాండ్ వెళ్లేదారిలో సూరంపల్లి నాగయ్య షాపింగ్ కాంప్లెక్స్ లో శ్రీ వెంకటేశ్వర సూపర్ మార్కెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెయ్యి రూపాయలు విలువ చేసే సరుకులు కొనుగోలు చేసే వారికి ఒక కేజీ చక్కర 25 రూపాయలు చొప్పున అలాగే మూడు రోజులపాటు ఆఫర్స్ పెట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రోప్రైటర్ బి నవీన్ పవన్, మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ రామకృష్ణ, గోపల్ పేట సర్పంచ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, తూముకుంట, పలు గ్రామాలలో దసరా పండుగ సందర్భంగా దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా గ్రామాల ప్రజలు నిర్వహించుకున్నారు. దుర్గామాతలను ధనలక్ష్మి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వీపనగండ్ల మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, ఎల్ఐసి ఏజెంట్ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు

లాలమ్మకు ఘన నివాళి



వీపనగండ్ల : మండల పరిధిలోని తుంకుంట గ్రామానికి చెందిన సుంకటి లాలమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్‌రావు లాలమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధైర్య పడవద్దని ఆదుకుంటామని కల్పించారు వీరి వెంట, బిఆర్ఎస్ నాయకులు వెల్లటూరు మధు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటాం



మదనాపురం : జాగ్రత్తలు పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటామని డాక్టర్ రతన్ కుమార్ అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ ప్రభుత్వ ఆస్పత్రిలో బుదవారం గర్భిణీలకు, చిన్నారులకు వైద్య చికిత్సలు చేసి మందులను పంపిణీ చేశారు. సమయానికి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాదులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి,ఆశా కార్యకర్తలు జిలేఖ బేగం, సలీమ, శాయాది, భాగ్య రాణి తదితరులు ఉన్నారు.

ఎల్ఓసీ అందజేత



ఆత్మకూర్ : ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని టీసీ కాలనీకి చెందిన భరత్ ఆయన భార్య శివ కావ్యకు అనారోగ్యం ఏర్పడడంతో హైదరాబాదులోని నిజాం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయాన్ని బీజేఆర్ ఫౌండేషన్ అధినేత వరకటం జగన్నాథ్ రెడ్డి దృష్టికి భరత్ తీసుకు రావడంతో వెంటనే ఆయన స్పందిస్తూ తెలంగాణ ప్రభుత్వం నుండి ఎల్ఓసి ఇప్పించేం దుకు ప్రయత్నం చేస్తానని గతంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో లక్షా50వేలు ఇప్పించామన్నారు. దీనితో కుటుంబ సభ్యులు వర్కటం జగన్నాథ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అభ్యర్థుల ముమ్మర ప్రచారం



మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గంలో తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఆయా పార్టీల నాయకులు ముమ్మరంగా ప్రచారాలు చేపట్టారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి వెళ్లి నేతలు ప్రకటించిన మేనిఫెస్టో పథకాలపై ప్రజలకు వివరించారు. పార్టీల గుర్తులను చూపిస్తూ ఎమ్మెల్యేగా వారి అభ్యర్థులను భారి మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో చేసిన అభివృద్ధిపై వివరిస్తూ బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేయగా, ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకులు వివరిస్తూ ఓట్లను అడుగుతున్నారు.

అనారోగ్యంతో రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్ మృతి

మదనాపురం : మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్,బిఆర్ఎస్ నాయకులు పల్లెపాగ జయరాములు బుదవారం నాడు అనారోగ్యంతో మృతి చెందాడు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మండల నాయకులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు కుటుంబాన్ని పరామర్శించి భౌతిక కాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు.పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వడ్డే రాములు,జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,మాజీ ఎంపిపి మహదేవన్ గౌడ్, వెంకట్రాములు యాదవ్,రాజవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చెట్ల సాయిలు,వడ్డే కృష్ణ, ఖాజా మైనద్దిన్, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు ఉన్నారు.

రామ్‌కి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగావకాశాలు

నవతెలంగాణ-వనపర్తి

రాంకీ ఫౌండేషన్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పదవ తరగతి పాస్, ఇంటర్ పాస్/ ఫెయిల్, ఐటీఐ ఎలక్ట్రికల్ పాస్ అయిన 18 నుండి 23 సంవత్సరాల లోపున్న నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ సెక్టార్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ గద్దె భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఎంఎన్సీ కంపెనీలలో రోజుకు 8 గంటల పాటు పనిచేస్తే నెలకు రూ.14వేలు గల ఉద్యోగాలను హైదరాబాద్ నగరంలో ఉచితంగా ఇప్పిస్తున్నట్లు తెలిపారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ పేస్‌బుక్ పేజీలో ఇవ్వబడిన లింకు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఒక వారం రోజుల లోపు మీకు ఉద్యోగం చూపించడం జరుగుతుందని తెలిపారు. సందేహాలు ఉంటే 9542433427 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

చివరి ఆయకట్టుకు జూరాల సాగునీరు అందించాలి

◆ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేష్ చారి

నవతెలంగాణ-పెబ్బేరు

చివరి ఆయకట్టుకు జూరాల సాగునీరు అందించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేష్ చారి అన్నారు. బుధవారం పెబ్బేరు-వీపనగండ్ల మండలాల రైతులతో కలిసి పీజేపీ ఈఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజేపీ ఎడమ కాలువ చివరి ఆయకట్టు కింద ఖరీఫు రబి పంటలు ఎండకుండా సాగునీరు అందించాలని రెవిన్యూ శివారు గుండా ద్వారా డి- 37, డి- 40, డి- 38, డి-39, చివరి మెయిన్ కాలువ ఆయకట్టు కింద ఈ ఏడాది ఖరీఫు రబిలో రైతులు వరి, మినుము, వేరుశనగ మొదలగు పంటలు వేలాది ఎకరాలలో రైతులు, కౌలు రైతులు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు వేసుకున్నారన్నారు. పీజేపీ చివరి ఆయకట్టు, డి-37 టు డి-40 కాల్వ కింద ఇప్పటికే పంటలకు సాగునీరు అందక 30శాతం 40 శాతం ఎండుబటుకు గురవుతున్నాయన్నారు. ఈ పంటలు తూముకుంట సంపత్‌రావుపల్లి, సింగవరం గ్రామాల శివారులో భూములకు సాగునీరు లేక రైతులం మేము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి బుధవారం నుంచి ఈ రబీ, ఖరీఫ్ పంటలకు రెగ్యులర్గా పీజేపీ ఎడమ కాలువ చివరి ఆయకట్టు తూముకుంట రెవెన్యూ శివారులోని పంటలకు సాగునీరును పంటలు చేతికొచ్చే వరకు అందించాలని రైతుల పక్షాన కోరుతున్నామన్నారు. రెగ్యులర్గ సాగునీరు అందించక పంటలు ఎండిపోతున్నాయని దీంతో రైతులు తీవ్ర అప్పుల పాలై తీవ్రతి తీవ్రంగా నష్టాలకు గురవుతున్నారని గుర్తు చేశారు. సాగునీరు అందించి రైతులను కాపాడాలని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేష్ చారితో పాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆంజనేయులు, ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.కాజా, రైతులు ఈఈని కలిసి మెమొరడం ఇచ్చారు. కార్యక్రమంలో తూముకుంట గ్రామానికి చెందిన పి.వెంకటస్వామి, కౌలురైతు 10ఎకరాల మినుము పంట ఇప్పటికే ఎండిపోయింది 2 లక్షల రూపాయలుపెట్టుబడి పెట్టిన ఆ పంట మొత్తం నీరు



అందక ఎండిపోయింది. రైతు వెంకటస్వామిని ప్రభుత్వం ఆదుకోవాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు కోరారు. వెంకటస్వామి గౌడు పి.వెంకటస్వామి, బిచ్చన్న, పి.సాయి, పరమేశ్వర్ రెడ్డి, నవీన్ గౌడ్, శ్రీనివాసులు, చిన్న బాలస్వామి, బుడ్డన్న, సర్పంచ్ రాముడు, వెంకటస్వామి, నరసింహ, పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన చెరువులను పునరుద్ధరించాం

◆ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి జిల్లాకేంద్రంలో అన్యాక్రాంతమైన చెరువులను పునరుద్దరించి ట్యాంక్ బండ్ లుగా మార్చామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని 3వ వార్డు పోచమ్మగుడి కాలనీలో వార్డు నిద్ర చేసి ఈ ఉదయం 1, 2 వార్డులలో పర్యటించి ఈ ఎన్నికల్లో అండగా నిలవాలని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రజల ఆశీర్వాదం కోరారు. మాది పేదల ప్రభుత్వమన్నారు. సామాన్యులకు అండగా ఆసరా ఫించన్లు ఇస్తున్నామనిఅన్నారు. రూ.200 ఫించన్ రూ.2016 చేశామని, రూ.500



ఫించన్ రూ.4016 చేశామని, రూ.2016 ఫించన్ రూ.5000, రూ.4016 ఫించన్ రూ.6000 పెంచి చూయిస్తామన్నారు. పేదల వంట భారం తగ్గించేందుకే రూ.400 సిలిండర్ ఇవ్వబోతున్నామన్నారు. ప్రతి కుటుంబానికి భీమా కేసీఆర్ రూ.5లక్షల భీమా కల్పించామన్నారు. రేషన్ కార్డు మీద ఇక నుండి సన్నబియ్యం అందిస్తామన్నారు. సామాన్యుల అభ్యున్నతి లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వ పాలన సాగిస్తున్నారని తెలిపారు. మరుగునపడ్డ స్థలాలను పార్కులుగా తీర్చిదిద్దామన్నారు. 11 పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది ఓపెన్ జిమ్ లు ఏర్పాటుచేశామన్నారు. రూ.425 కోట్ల ప్రత్యేక నిధులతో వనపర్తికి మిషన్ భగీరథ కింద తాగునీటి సరఫరా చేస్తున్నామన్నారు. ప్రజల జీవనప్రమాణాలు పెంచే విధంగా మౌళిక వసతుల కల్పనకు కృషి చేశామని మంత్రి గుర్తు చేశారు.



బీఆర్ఎస్‌లో చేరిన విద్యార్థి ఉద్యమనేత

తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి జిల్లాలో కీలకంగా పనిచేసిన విద్యార్థినేత వనపర్తి మండలం చిమనగుంటపల్లికి చెందిన ఉదయ్‌కిరణ్ బుధవారం వనపర్తి మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో ఆయన నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో కీలకంగా పనిచేయాలని, ప్రభుత్వ మేనిఫెస్టోను ప్రతి గడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

9ఏళ్లలో వనపర్తి నియోజకవర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి

మంత్రి నిరంజన్ రెడ్డి నిరంతర శ్రమజీవి

పల్లెనిద్రలో పాల్గొన్న మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి

నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి నియోజకవర్గంలో గడిచిన 9ఏళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిని ఆదరించాలని సింగిరెడ్డి వాసంతి అన్నారు. బుధవారం మండలంలోని జానంపేట గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పలు వీధిలో పర్యటించి ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో గత 60 ఏళ్లలో జరిగని అభివృద్ధి కేవలం 9 సంవత్సరాలలో చేసి చూపించిన ఘనత మంత్రి నిరంజన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో వనపర్తిని అభివృద్ధి విషయంలో అగ్రస్థానంలో నిలిపారన్నారు. మంత్రి నిరంజన్ రెడ్డి పనితీరుతో జిల్లాకు నూతన మెడికల్, ఇంజనీరింగ్, వ్యవసాయ, మత్స్య కళాశాలలు వచ్చాయని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో వ్యవసాయానికి సాగునీటి విషయంలో మరింత తోడ్పాటు అవుతుందని ఆమె వివరించారు. మంత్రి నిరంజన్ రెడ్డి కృషి వల్ల 60 ఏళ్లలో ఎన్నడు లేని విధంగా గ్రామీణ ప్రాంత రోడ్లు



పట్టణ ప్రాంత రోడ్లు అభివృద్ధి చెందాయని అందుకు నిదర్శనం ప్రజల కండ్ల ముందే ఉందన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి నిరంతర శ్రమజీవన్నారు. వనపర్తి నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతున్న తరుణంలో మంత్రి నిరంజన్ రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. అంతకుముందు గ్రామంలో గల ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీ రంగాపురం మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మక్తల్‌లో ముఖ్యకార్యకర్తల సమావేశం


నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలం నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్ మక్తల్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మక్తల్ మదినిండా మంచి సర్కారే, సీఎం కేసీఆర్, భారీ మెజార్టీతో చిట్టెం రామ్మోహన్ విజయం ఖాయమని ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు విశ్ర మించకుండ శ్రమించాలని మక్తల్ నియోజకవర్గం ఇంచార్జీ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులకు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వం తెలంగాణ ప్రగతి విప్లవంలో అద్భుతమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ సాగు, సకల వర్గాలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించిన ఘనత



కేసీఆర్‌దేనన్నారు. పాలమూరు కరువు గోస తీర్చి నేత్రాలు వారిన నేలకు నీళ్లు మళ్లించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గడపగడపకు సంక్షేమం అందిందని అదే మా విజయమని తెలిపారు. మక్తల్ పట్టణంలోని క్షేత్రస్థాయి పరిస్థితులు పార్టీ ప్రచార శైలిపై డాక్టర్ ఆంజనేయులు చర్చించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కరెన్సీతో అమ్మవారికి అలంకరణ



ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని వాసవి కాలనిలో గల శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల భాగంగా నాలుగోరోజు బుధవారం కోటి రూపాయల కరెన్సీతో అమ్మవారిని అలంకరించడం జరిగింది. కార్యక్రమం ఆర్యవైశ్య మహిళా, యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి అన్నదాన కార్యక్ర మం కాలనీలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కమాన్ దగ్గర ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యోజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

చెరుకు పంట అభివృద్ధికి కృషి చేయాలి

◆ చెరుకు రైతు సంఘం వినతి



ఆత్మకూర్ : కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో కొత్తకోట మండల పరిధిలోని రామకృష్ణాపురం దగ్గర గల కృష్ణవేణి ఫ్యాక్టరీ యాజమాన్యానికి చెరుకు రైతు సంఘం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కృష్ణవేణి యాజమాన్యం కటింగ్ ,ట్రాన్స్పోర్ట్ ,ఎద్దుల బండి అన్ని పోను టన్ను చెరుకు కు 3000 రూపాయల ధరను ఇచ్చి చెరుకు పంట అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని యాజమాన్యాకు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజన్న ,ఉపాధ్యక్షుడు వాసారెడ్డి ,ఆంజనేయులు, సహకార దర్శి వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ,శివుడు ,జిల్లా కమిటీ సభ్యులు రాజు, తిరుపతయ్య, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు

పెబ్బేరు : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పెబ్బేరు పురపాలక కేంద్రంలో ఘనం గా నిర్వహిస్తున్నారు. బుధవారం వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మ వారు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆర్యవైశ్య మహిళలు ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు నాల్గవ రోజు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు.

ఘనంగా నవరాత్రుల ఉత్సవ వేడుకలు

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండల కేంద్రంతో పాటు అజ్జకోలు తదితర గ్రామాల్లో బుధవారం నాడు దసరా నవరాత్రుల ఉత్సవాలను భక్తులు, ప్రజలు, యువకులు,మహిళలు ఘనంగా జరుపుకున్నారు. అమ్మవారి విగ్రహాల దగ్గర ప్రత్యేక పూజలు చేసి, వేడుకలను ఘనంగ నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.కార్యక్రమంలో మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



బీఎస్పీని ఆదరించాలి : బీఎస్పీ నాయకులు



ఆత్మకూరు : బీసీలు మైనార్టీలు విద్య ఆర్థిక రాజకీయ రంగంలో అభివృద్ధి సాధించి బలమైన శక్తిగా ఎదగాలని బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జిల్లా ఇంఛార్జి అర్జున్‌రాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీలు మైనార్టీలు అన్ని రంగాలలో వెనకబడి పోవడంతో ప్రతి ఒక్కరూ పావులుగా వాడుకొని వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మారాలంటే బీసీలు మైనార్టీలు అందరూ అన్ని కులాలు ఐక్యంగా ఉంటూ ఎదగాలని సూచించారు. బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, అడిషనల్ డీజీపీ పిలుపుమేరకు. బీసీలకు ఎమ్మెల్యే టికెట్లు 60 నుండి 70 స్థానాలు కేటాయిస్తున్నారు మరియు మైనార్టీలకు 10 ఎమ్మెల్యే స్థానాలు కేటాయిస్తున్నట్లు అన్ని రాజకీయ పార్టీలో ఉన్న నాయకులు కదలి రావాలని కోరుతున్నాం బిసి మైనార్టీ జాతి గౌరవాన్ని కాపాడుకుందాం. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఇంఛార్జి అర్జున్ రాజ్, జిల్లా మైనార్టీ కన్వీనర్ మహ్మద్ అమీర్ మక్తల్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు గువ్వల తిరుపతి, ఆత్మకూరు మండలం ఇంచార్జి ప్రకాష్ భరత్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-వీపనగండ్ల

శాసనసభ ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని వల్లభాపురం, నాగర్ల బండ తండ, తూముకుంట, సంపత్రావుపల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తహశీల్దారు వరలక్ష్మి, సెక్టోరియల్ అధికారి, శ్రీనివాసులు పరిశీలించారు. పాఠశాలలో, విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, రాంపులు, వసతులు ఎలా ఉన్నాయని పరిశీలించారు. వీరి వెంట ఆర్ ఐ, కురుమూర్తి తదితరులు ఉన్నారు



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్ కర్నూల్
గురువారం | అక్టోబర్ 19, 2023 | www.navatelangana.com

మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన వాసవి మాత



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధ వారం నాలుగవ రోజు మహాలక్ష్మి అలంకరణలో వాసవి మాత కొలువు తీరారు. అమ్మవారిని దర్శించుకునేం దుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి వివిధ రకాల ఆహార పదార్థాలు ప్రసాదంగా నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొరివి శేఖర్, బాలరాజు, శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు శ్రీనివాసులు శర్మ పాల్గొన్నారు.

వైఎస్ఆర్సీపీ అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా
జిలకర బాలీశ్వరయ్య దరఖాస్తు

అచ్చంపేట రూరల్ : వైయస్ఆర్సీపీ తరపున అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుటకు వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిలకు దరఖాస్తు సమర్పించినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట గ్రామవాసి జిలకర బాలేశ్వరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు ఆన్‌లైన్‌లో క్విజ్ పోటీలు : డీఈఓ

కందనూలు : భారత అంతరిక్ష ఇస్రో శాస్త్రవేత్తలు గత జులైలో చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. చంద్రయాన్-3 విజయవంతంగా ప్రవేశపెట్టినందుకు భారత ప్రభుత్వం ఆన్‌లైన్‌లో (isro-quiz.mygov.in) అను వెబ్‌సైట్ ద్వారా జిల్లాలోని పాఠశాలు, కళాశాలల విద్యార్థుల కోసం అక్టోబర్ 16 నుంచి 31 వరకూ క్విజ్ పోటీల్లో పాల్గొనాలని నాగర్‌కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టిన విధానాన్ని, ఉపగ్రహాలకు సంబంధించిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకొనుటకు ఈ క్విజ్ పోటీలు విద్యార్థులకు ఉపయోగపడతాయన్నారు. ఈ క్విజ్ పోటీలలో జిల్లా నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనేటట్లుగా చూడాలని సైన్స్ ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఆయన సూచించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఇస్రో నుండి అప్పటికప్పుడు ఆన్‌లైన్‌లోనే పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేస్తారు. అదేవిధంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కార బహుమతిని అందజేస్తారన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి (9989921105)ని సంప్రదించాలని డీఈఓ కోరారు.

వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

ఉప్పునుంతల : మండలం సదగోడు గ్రామంలో బీఆర్ఎస్‌కు చెందిన ఎంపిటిసి కవిత తిరుపతి రెడ్డి, వార్డు మెంబర్ ప్రవీణ్ సింగ్, యం.డి.పాషా, నవీన్ రెడ్డి, కాల ఆంజనేయులు వారితో పాటు 50మంది బీఆర్ఎస్‌ను వీడి బుధ వారం ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్‌లో చేశారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, మండల ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, జడ్పిటిసి అనంత ప్రతాప్ రెడ్డి, మర్రిపల్లి ఎంపీటీసీ మల్లయ్య, సదగోడు సర్పంచ్ మల్లారెడ్డి, ఎమీరెడ్డి, సుభాష్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ సీఎం రెడ్డి, అడ్వకేట్ రాజేందర్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రేనయ్య, అచ్చంపేట అసెంబ్లీ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్, గ్రామ మాజీ సర్పంచ్ సందడి వాణి, లక్ష్మమ్మ నాయకులు తిరుపతి, జీవన్ రెడ్డి, నిరంజన్,జగన్నాథం, శ్రీరాం, జైపాల్, శ్రీను, రజనీ పాల్గొన్నారు.

తిర్మలాపూర్‌లో...

ఉప్పునుంతల మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీని వీడి బుధవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరారు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యకర్తలు గ్రామాలలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

'కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యం'

తెలకపల్లి : కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. బుధవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వట్టిపల్లి, బోరబండ తండా, పెద్దూరు గ్రామాలలో పర్యటించారు. కార్యక్రమంలో తెలకపల్లి జెడ్పిటిసి సుమిత్ర, తాడూరు జెడ్పిటిసి రోహిణి గోవర్థన్ రెడ్డి, నాగర్‌కర్నూల్ వైస్ ఎంపీపీ నిర్మల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, శాయంపల్లి సర్పంచ్ అవంతి శంకర్, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మండల పార్టీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, ఎంపీటీసీలు ఉమాదేవి కుమార్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ళ ప్రకాష్, బద్యానాయక్, వారణాసి శ్రీనివాసులు పాల్గొన్నారు.

డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

◆ జిల్లా ఉప వైద్యాధికారి వెంకట దాస్

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలోని డాక్టర్లు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట దాస్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డ్స్, హాజరు పట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మి నరసింహ గౌడ్, సూపర్వైజర్ బాలాజీ సింగ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు

తెలకపల్లి : మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీని వీడి బుధవారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరినట్లు తెలకపల్లి మండల పరిధిలోని గట్టునెల్లికుదురు గ్రామ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన బిజినపల్లి జెడ్పిటిసి హరి చరణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, నాగర్‌కర్నూల్ జిల్లా రైతుబంధు కమిటీ సభ్యుడు మంద పర్వత్ రెడ్డి, తెలకపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఉంద్యాల రాజమహేందర్ రెడ్డి, బండపల్లి సర్పంచ్ స్రవంతి, సుఖ జీవన్ రెడ్డి, రామ్‌రెడ్డి పల్లి, సర్పంచ్ లావణ్య మనోహర్ రెడ్డి, తెలకపల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ రంగారెడ్డి, తెలకపల్లి మండల బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సిద్దు, తాళ్లపల్లి సర్పంచ్ భాస్కర్‌గౌడ్, కమ్మరెడ్డిపల్లి జంగిరెడ్డీ, ఉపసర్పంచ్ జానకిరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జంగిరెడ్డి, రాకొండ ఎంపిటిసి శివకుమార్ రెడ్డి, రాకొండ సర్పంచ్ నరేందర్ గౌడ్, బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బలుస శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ గౌడ్, తాళ్ల పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : మండలంలోని ముక్కిడిగుండం గ్రామ పంచాయితీ పరిధిలోని గేమ్య నాయక్‌తాండ ఉప సర్పంచ్ లాలు నాయక్‌తో పాటుగా గ్రామ బీఆర్ఎస్ నాయకులు కొల్లాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్య క్రమంలో పెద్ద కొత్తపల్లి మండల ఎంపిపి సూర్య ప్రతాప్ గౌడ్, ముక్కిడిగుండం గ్రామ మాజీ సర్పంచ్ శారద లోకేష్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలోని వివిధ గ్రామాల నుంచి బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో మారేపల్లె నుంచి 100మంది, రుక్మద్దీన్ గడ్డ నుంచి 50మంది కాంగ్రెస్‌లో చేరారు. వారికి రాజేష్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకట్రాం రెడ్డి, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు, నాయకులు శ్రీనివాస్, బహదూర్ హర్షవర్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాహుఫ్, దేవస్వామి, దామోదర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మాధవులు, కాళ్ళ వరుణ్, శ్రీను, తిరుపతి రెడ్డి, మహేష్, మల్లయ్య చంద్రమౌళి వున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

తెలకపల్లి : మండల పరిధిలోని బొప్పల్లి గ్రామానికి చెందిన భవండ్లపల్లి లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకొని నాగర్‌కర్నూల్ బీఎస్పి అసెంబ్లీ మహిళా కన్వీనర్ సృజన బుధవారం గ్రామానికి చేరుకొని లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆర్‌కే.శివశంకర్, ప్రధాన కార్యదర్శి సుల్తాన్, గ్రామ బూతు కమిటీ అధ్యక్షులు సామ రామస్వామి, తదితరులు పాల్గొనారు.

నాటు సారా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-బల్మూర్

నిషేదిత నాటు సారాను తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి ఒక ద్విచక్ర వాహనంను జప్తు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కృష్ణ తెలిపారు. బుధవారం అచ్చంపేట ఆబ్కారి శాఖ కార్యాలయంలో నిర్వహించిన పాత్రి కేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా నర్సాయిపల్లి గ్రామానికి చెందిన పాండు అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంలో 37.5లీటర్ల నాటుసారాను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి, ద్విచక్ర వాహనంను జప్తు చేశామన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్స్పెక్టర్లు బాలరాజు, సతీష్ కుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.



ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు ట్రైనింగ్



నవతెలంగాణ -కందనూలు

ఎన్నికల షెడ్యూల్ అక్టోబర్ 9న విడుదలైన నుంచి జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కొనసాగుతుందని, ఎంసీసీలో ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లఘించిన వారిపై తీసుకున్న చర్యలపై రోజువారీ నివేదికలను అందించాలని ఎంసీసీ నోడల్ అధికారి ఉష అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ ఎల్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బృందాల సిబ్బందికి ఆమె పలు రకాల సూచనలు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, వారిని జీపీఎస్ ట్రాక్ సిస్టం ద్వారా నిరంతరాయంగా పరిశీలిస్తామన్నారు. ఎటువంటి సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు మాట్లాడుతూ.. పటిష్ఠ నిఘా అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేలా జిల్లాలో ఎన్నికల అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. 'కోడ్' ఉల్లంఘన జరుగకుండా పటిష్ఠ నిఘా పెట్టాలన్నారు. జిల్లా నలుమూలలా 5 చెక్ పోస్టులతో పాటు ప్రతి నియోజకవర్గంలోనూ మూడు బృందాల చొప్పున ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలైన్స్ బృందాలు నిరంతరం తనిఖీలు చేయాలన్నారు. ఈడీయం, సీ విజిల్ నోడల్ అధికారి నరేష్ సీ విజిల్ యాప్ పర్యవేక్షణ వినియోగంపై శిక్షణ అందించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ఉదయ్‌కుమార్ బృందాలకు దిశా నిర్దేశం చేశారు. సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించాలని, ప్రతి తనిఖీని సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామని సూచించారు. ఈ శిక్షణా తరగతుల్లో కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి రమాదేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్ స్టాటిస్టికల్ సర్వైలేన్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌ల సభ్యులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్)

◆ స్త్రీ నిధి లోన్‌లో గోల్ మాల్



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య బిజినపల్లి క్లస్టర్ సీసీ కమల అంతా నా ఇష్టమే మహిళలను మోసం చేయడంలో ఈమెను మించిన అధికారులు లేరు. బిజినేపల్లి మండలంలోని స్త్రీ నిధి లోన్ చెల్లింపులు జరుగుతున్న అవినీతి అక్రమాలకుపై జిల్లా ఉన్నత అధికారులు చేపట్టిన తనిఖీల్లో భాగంగా నామ మాత్రమే విచారణలో బిజినేపల్లి సీసీ కమల అవినీతి డొంక కదులుతుంది. అధికారులు ఇంకా సమగ్ర విచారణ చేస్తే కోట్ల కుంభకోణం బయటపడే అవకాశం ఉంది కానీ ఈ అవినీతి దందాలో గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి అధికారుల వరకు కొందరి అధికారులు పాత్ర ఉండటంతో అవినీతి అక్రమాలను వెలుగులోకి రాకుండా దిద్దుబాటు చర్యలు ప్రారంభమైనట్లు తెలుస్తుంది. కేవలం నాలుగు గ్రామాల పరిధిలో పనిచేసే సీసీ లక్షల రూపాయలలో అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ప్రాథమిక ఆధారాలతో ఉందంటే మిగతా సీసీల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది. ఈ అవినీతి చేసిన సిసి గతంలో తిమ్మాజిపేట మండలంలోని గోరిటి గ్రామంలో అవినీతికి పాల్పడినట్లు అదేవిధంగా గోపాల్‌పేట్ మండలంలో కూడా అవినీతి ఉన్నట్లు కొందరు మహిళలు ఆందోళన చెందుతున్నారు. ఇట్టి సీసీపై జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై దృష్టి పెట్టి సమగ్ర విచారణ చేపట్టినట్లయితే ఇంకా అవినీతి తేలుతుందని, అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ రుణాలు శ్రీనిధి రుణాలు చెల్లింపు జమలో భారీ అవినీతి వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని, అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ రుణాలు, ఎస్సీ, ఎస్టీ మహిళలకు మాత్రమే వినియోగించాలి. కానీ ఈ నిధులను సీసీ కమల తమ ఇష్టానుసారంగా బీసీలకు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించడం జరిగింది. అదేవిధంగా ఈ నిధులను మగవారికి కూడా ఇప్పించడంలో ఈమె పనితీరు ఎలా ఉందో అర్థమవుతుంది. కాబట్టి ఈ అవినీతి పాల్పడిన సిసి కమలను పూర్తిస్థాయి విచారణ చేపట్టినట్లయితే పక్కదారి పట్టిన రుణాలు ఇంకా ఎన్ని ఉన్నాయో మనకే అర్థమవుతుంది. కాబట్టి పై స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇంత పెద్ద మొత్తంలో అవినీతి జరుగుటకు ఆస్కారం ఉందని మహిళలు భావిస్తున్నారు.

కసిరెడ్డి, సుంకిరెడ్డిల మధ్య కుదిరిన సయోధ్య..!

◆ రేవంత్ రెడ్డి జోక్యంతో సద్దుమణిగిన వివాదం
◆ రెండు రోజుల్లో సింగిరెడ్డి ఢిల్లీకి వెళ్లే ఛాన్స్





నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిల మధ్య సయోధ్య కుదిరినట్లు సమాచారం. కాంగ్రెస్ టికెట్టు కసిరెడ్డికి రావడంతో తీవ్ర అసంతృప్తికి గురైన రాఘవేందర్ రెడ్డి స్వాతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలవాలని భావించారు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రంగంలోకి దిగి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితో చర్చలు జరిపినట్లు సమాచారం. వారి ముందు సుంకిరెడ్డి పలు డిమాండ్లు ఉంచినట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పదవి ఇవ్వాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో నా అనుచరులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వారి ముందు ప్రతిపాదనలు పెట్టినట్లు సమాచారం. దీనికి కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు అంగీకరించారని, రెండు మూడు రోజుల్లో సుంకిరెడ్డిని ఢిల్లీ తీసుకెళ్లి పార్టీ అధినాయకులతో కల్పించేందుకు నిర్ణయించుకున్నారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డిల మధ్య సయోధ్య కుదరడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నియోజకవర్గంలో భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని అంటున్నారు. ఎన్నారై సంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గత ఏడాది కాలంగా నియోజకవర్గంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారు. ఇద్దరు ముఖ్య నాయకులు కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు తిరుగు ఉండదని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.

హైట్రిక్ సాధించుటకు మీరందరు కృషి చేయాలి : ఎమ్మెల్యే గువ్వల

నవతెలంగాణ -వంగూరు

హైట్రిక్ సాధించుటకు మీరందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం వంగూరు మండలంలోని మిట్ట సదగోడు జాజాల రంగాపూర్ తండా, రంగాపూర్ ఉల్పరా కోనాపూర్ గ్రామాలలో గడప గడప తిరుగుతూ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. రంగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లోకి సాధారణంగా కండువాలు కప్పి ఆహ్వానించారు. గత 15 ఏళ్లుగా వంశీకృష్ణ వెంటే ఉన్న కనీసం పేరు కూడా గుర్తించ లేని స్థితిలో వంశీకృష్ణ ఉన్నారని, ఆయన వ్యవహార శైలి నచ్చకే పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఆస్పత్రి పేరిట పేద ప్రజల కడుపు కోతలు కోసి వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సర్పంచులు తిరుపతయ్య, భాస్కర్ రెడ్డి, తార మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీపీ భీమమ్మ, లాలుయాదవ్, పిఎసిఎస్ చైర్మెన్ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సంధ్య నర్సింహ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గణేష్ రావు, నరేందర్ రావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు అంకూరి అంజి, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకూ సురేందర్, కిష్టారెడ్డి ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమన్వయంతో పనిచేసి కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేద్దాం

◆ కల్వకుర్తి బీఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జి గోలి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దండ

కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేస్తూ కల్వకుర్తిలో, రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలుపుతో కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని కల్వకుర్తి బీఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్ర సమీపంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆశీర్వాద సభకు వీరు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రజలు కోరుకున్న విధంగా కేసీఆర్ పాలన ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్ర సాధన నాటి నుండి నేటి వరకు కేసీఆర్ వెంట తెలంగాణ ప్రజానీకం ఉందన్నారు. తెలంగాణ ప్రజల బలంతోనే కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి పీఠం ఎక్కడం ఖాయమన్నారు. రాష్ట్రంలోని ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకం ఏదో ఒక విధంగా తప్పనిసరిగా అందిందన్నారు. ప్రధానంగా కల్వకుర్తిలో పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు కోసం గ్రామీణ ప్రాంతాలలో కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ జైపాల్ నాయక్, మండల అధ్యక్షుడు, సర్పంచ్ భూపతిరెడ్డి, కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ సత్యం, జెడ్పిటిసి విజితా రెడ్డి, సర్పంచులు వెంకటేశ్వరరావు, గోరటి శ్రీనివాస్, అంజయ్య శ్రీను నాయక్, మాజీ ఎంపీపీ జయప్రకాష్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ విజయ్ గౌడ్, మహిళ నాయకురాలు ఆదిలక్ష్మి, నాయకులు గోపాల్ నాయక్, వెంకటేష్, యాదగిరి, రవి గౌడ్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోలులో ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

◆ మండల వ్యవసాయ అధికారి పి.నర్మదా

కందనూలు : పత్తి కొనుగోలులో ఆధార్ అనుసందానం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.నర్మదా అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతులను సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా రైతులందరికీ పత్తి అమ్ముకొనుటకు కొనుగోలు కేంద్రాల్లో ఆధార్ అనుసంధానం తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉన్నందున ప్రతి రైతు కూడా వారి ఖాతాలకి ఆధార్ అనుసంధానం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పత్తిలోని తేమశాతం 8 నుంచి 12 వరకు ఉండే విధంగా చూసుకుని కనీస మద్దతు ధర రూ.7,020 పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ ఎం.రవి కుమార్, జహంగీర్, ఏఈఓ హీనా ఫిరదౌస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

'బహుజన లెఫ్ట్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి'



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట నియోజకవర్గం బహుజన లెఫ్ట్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగుతున్న నన్ను అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని, అధికారంలోకి వచ్చాక బీఎల్ఎఫ్ ఇచ్చిన 8 గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని బీఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎనిమిటి శ్రీశైలం అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రతిపాదించిన బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్, బీఎల్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్, బీఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎంఎం.గౌడ్, వికలాంగుల చైతన్య హక్కుల పోరాట సమితి, బీఎల్ఎఫ్ మహిళా నాయకురాలు తిరుపతమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

కల్వకుర్తి టౌన్ : పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉండేందుకు పట్టణంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. పట్టణంలోని వైఆర్ఆర్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్యంతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు మధు, జమ్ముల శ్రీకాంత్, బాలయ్య గౌడ్, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పిటిసి విజితా రెడ్డి, సర్పంచ్ భూపతిరెడ్డి, వెంకటేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ జయా ప్రకాష్, నాయకులు గోపాల్ నాయక్, నాగులు నాయక్, భీమయ్య గౌడ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ జూనియర్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో
కందనూలు క్రీడాకారుల హవా

కందనూలు : ఈనెల 15, 16, 17 తేదీలల్లో మూడు రోజులపాటు హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో జరిగిన 34వ సౌత్‌జోన్ జూనియర్ జాతీయ స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీల్లో తెలంగాణ స్టేట్ తరపున కందనూలు జిల్లాకు చెందిన 11మంది క్రీడాకారులు పాల్గొన్నారని వీరిలో ఐదుగురు క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనతో కందనూలు జిల్లా ఖ్యాతిని దేశ వ్యాప్తం చేసారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు చెందిన ఐదుగురు క్రీడాకారులు పతకాలు సాధించడం పట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపో గుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్యరెడ్డి, లక్ష్మి, బిక్షపతి, కోశాధికారి విజ య్ కుమార్ సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, శివకుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణులు, క్రీడాకారుల తల్లిదండ్రులు, మాజీ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన జడ్పీటీసీ

బిజినేపల్లి : మండలంలోని ప్రస్తుత జడ్పీటీసీ తూము హరిచరణ్ రెడ్డి బుధ వారం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో మా నాన్న తూము నరోత్తమరెడ్డి ఈ గడ్డపై గులాబీ జెండాను ఎగురవేశారన్నారు. ఈ పార్టీ కోసం తమ సొంత ఆస్తులను కూడా అమ్మి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానన్నారు. కానీ ఈ ప్రాంత ఎమ్మెల్యే అధికార కా ర్యక్రమాలకు మాత్రమే పిలవడం తపా, మిగతా సందర్భంలో నన్ను దూరంగా పెట్టారన్నారు. విసుగుచెంది బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారని ఆయన తెలిపారు.

బాధిత కుటుంబానికి బాసటగా కట్ట శ్రీనివాసులు

కొల్లాపూర్ : పట్టణంలోని నాలుగో వార్డుకు చెందిన కర్నే కురుమయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ కట్ట శ్రీనివాసులు ఆ కుటుంబానికి మనో ధైర్యం కల్పించి డాక్టర్ వెంకట కృష్ణ సౌజన్యంతో ఆ కుటుంబానికి కావాల్సిన బియ్యం నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో అంజన్‌కుమార్, కర్నే మూర్తి, ప్రభాకర్ ముదిరాజ్, మహేష్, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

పలువురికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుల పరమార్శ

కోడేరు : మండల కేంద్రంలోని పలు కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువరన్ రెడ్డి పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన ఇస్మాయిల్ భార్య దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని, బొమ్మగల చిన్నమ్మ కుటుంబాన్ని, బోయ మద్దిలేటి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, హైస్కూల్ చైర్మన్ మేడిమాకుల శేఖర్, కృష్ణ, యాపచెట్టు లాలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

తాడూర్ : మండల పరిధిలోని చర్ల తిరుమలాపూర్ గ్రామం నుండి మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో చర్లతిర్మలపూర్ గ్రామ 8వ వార్డు మెంబర్ మల్లేష్ గౌడ్‌తో పాటు స్వామీ, వుప్పరి శివ, శెట్టిపల్లీ నాని బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నరేందర్, జగన్నాథం, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీఎస్పీ పార్టీలకు చెందిన 25మంది బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వీరికి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిదులు నాయకులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సహాయం..

కందనూలు : అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం పద్మావతి జూనియర్ కళాశాలలో క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్ పేద విద్యార్థినికి కే.శైలజ బైపీసీ మొదటి సంవత్సర విద్యార్థినికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. దీనికి సహకరించిన దాతలు కందూరు సాయి ప్రసాద్ రూ.5వేలు జన్మదిన సందర్భంగా, షాద్‌నగర్ డాక్టర్ గుడిపాటి సురేష్ రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్, క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలా శ్రీనివాసులు, నాగర్‌కర్నూల్ డివిజన్ కోశాధికారి కాజా, కళాశాల ప్రిన్సిపల్ మురళీధర్ రావు పాల్గొన్నారు

అధికార పార్టీ అభ్యర్థులకు ఓటు వేస్తే వారే బాగుపడతారు

◆ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నారాయణరెడ్డి

కల్వకుర్తి : అధికార పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు ఓటు వేస్తే ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదని, అధికార పార్టీ నాయకులే బాగుపడతారని కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలంలోని అరుగుపతి పేట, లింగసానిపల్లి గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నారాయణరెడ్డి కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీ పథకాల వల్ల పేద మధ్య తరగతి ప్రజలకు జరిగే ఉపయోగం గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇస్తామని, వంట గ్యాస్ సిలిండర్ 500 కే అందజేస్తామని, రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని, ప్రతి ఏడాది రైతుకు 15 లక్షల వరకు పెట్టుబడి సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు ప్రతినెల గృహలక్ష్మి పథకం పేరుతో 2500 రూపాయలు అందజేస్తామని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి కల్వకుర్తి గడ్డపై పార్టీ జెండా ఎగరవేయాలని కోరారు. మండలంలోని రఘుపతిపేట, లింగసానిపల్లి గ్రామానికి చెందిన పలువురు అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మండలంలోని వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ఐ కాలువలో పడి మహిళ మృతి

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని మహసముద్రం గ్రామానికి చెందిన బంధం నాగమణి(45) అనే మహిళ బుధవారం కేఎల్ఐ కాల్వలో పడి మృతి చెందినట్లు స్థానిక ఎస్సై పి.రాజు తెలిపారు. మృతురాలు కూతురు నల్లబోతుల మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్ హామీలపై విస్తృత ప్రచారం

అచ్చంపేట : కాంగ్రెస్ ప్రజలకు ప్రకటించిన హామీలపై మండల పరిధిలోని వివిధ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేశామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరసయ్య యాదవ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని అంకిరోనిపల్లిలో బీఆర్ఎస్ నుండి ముఖ్యమైన నాయకులు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

నవతెలంగాణ 4
జోగులాంబ గద్వాల
గురువారం 19 అక్టోబర్ 2023

బీఆర్ఎస్ లోకి డీసీసీ అధ్యక్షులు

- కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి హరీష్‌రావు



జోగులాంబ గద్వాల : హైదరాబాదులోని ప్రగతి భవన్ లో మంగళవారం రాష్ట్ర మంత్రివర్యులు హరీష్ రావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి , ఎం.ఐ.ఎం పార్టీ కౌన్సిలర్ బంగి ప్రియాంక, ఎం.ఐ.ఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు బంగి సుదర్శన్, డీసీసీ జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ మహిళా నాయకురాలు మాజీ జెడ్పీటీసీ ఉమాదేవి, నాయకులు పటేల్ జనార్ధన్ రెడ్డి, గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ వివిధ మండలం గద్వాల్ మండల పార్టీ అధ్యక్షులు రఘు నాయుడు, ధరూర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, కె.టీ దొడ్డి మండల అధ్యక్షుడు, విశ్వనాథ్, సోషల్ మీడియా విభాగం, స్వామి, జగదీశ్వర్ రెడ్డిలకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, గద్వాల ఎన్నికల ఇంచార్జ్ రాకేష్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, డి.ఆర్ శ్రీధర్ నాయకులు పాల్గొన్నారు.

గద్వాల ఖిల్లాపై.. గులాబీ జెండా ఎగురవేయాలి

- ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి



గట్టు : గద్వాల ఖిల్లాపై.. గులాబీ జెండా ఎగురవేయాలని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి కోరారు.ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా మండలంలోని పెంచికలపాడు గ్రామంలో బుధ వారం ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి చౌడేశ్వరి దేవా లయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ కృష్ణన్న ప్రచార యాత్రను ప్రారంభించారు. గ్రామంలోని సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే తనయుడికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి మాట్లాడుతూ పెంచికలపాడు గ్రామానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, సర్పంచ్ ఆధ్వర్యంలో అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేశారని, మరింత అభివృద్ధి కోసం మరోసారి ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి అవకాశం కల్పించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ, ఎంపీపీ విజయ్‌కుమార్ , సర్పంచ్ శశికళ హనుమంత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆంజనే యులు , సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంగడి బసవరాజ్, రామ్ బజారి, బల్గేరా రామకృష్ణ నాయుడు, నాగేందర్ రెడ్డి, నర్సింహాలు, మంతాప్ప, సూర్యప్రకాష్, అంజి, జగదీష్, గోకరన్న, లక్ష్మన్న తిరుమలేష్, వెంకటేష్, ఇందువాసి తిమ్మప్ప, మధు, వీరేష్, గోవిందు, ప్రాణేష్, సిద్దు, నవీన్, నర్సింహాలు, మైబు, యూత్ గట్టు మండల అధ్యక్షులు సంతోష్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆనంద్ , కార్యకర్తలు, మహిళలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపన కోసం ఉద్యమిద్దాం

- ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బీ.రాము



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రజాపంథా జిల్లా కార్యాలయంలో బుధవారం పట్టణ ప్రజాపంథా పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టౌన్ కార్యదర్శి కెంచి నారాయణ అధ్యక్షత వహించగా సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా నారాయణపేట జిల్లా కార్యదర్శి బీ. రాము, ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కె. కాశీనాథ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. దేశంలో పేదల పరిస్థితి రోజు రోజుకు దయనీయంగా తయారైందన్నారు. ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారన్నారు. దేశంలో ధనమంతా పెట్టుబడిదారుల చెంతకు చేరటానికి భారతదేశ పాలకవర్గాలు కృషి చేస్తు న్నరని పేర్కొన్నారు. కాంగ్రెస్,బీజేపీ, బీఆర్ఎస్‌లు వారి విధానాలు పూర్తిగా పెట్టుబడు దారులకు అనుకూలంగా ఉన్నాయన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చి పెట్టుబడిదారులకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెడు తున్నారన్నారు. దీనికి ప్రతిఫలంగా పెట్టుబడిదారులు ఎన్నికల్లో ఖర్చు పెట్టుకోవడం కోసం ఆయా పార్టీలకు పెట్టుబడిదారులు ధనసహాయం చేస్తున్నారన్నారు. దీంతో ఓట్లను కొనుగోలు చేసి అధికారం దక్కించుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని ప్రజలు గమనించాలని సూచించారు. ప్రజల ఆస్తి కొంత మంది చేతుల్లో జమ అవుతుందన్నారు. ప్రజల సంపదలో ప్రజలకు హక్కు లేకుండా పోతుందన్నారు. ప్రపంచీకరణ, ప్రైవేటు కరణ, నూతన ఆర్థిక విధానాలు,స్వేచ్ఛ వ్యాపారం, సరళీకరణ, కాంట్రాక్టీకరణ లాంటి విధానాలను బీజేపీ ప్రభుత్వం వేగవంతంగా అమలు చేస్తుందన్నారు. దీంతో ఆదాని,అంబానీలకు ప్రభుత్వ రంగసంస్థలను అప్పజెప్తున్నారని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్న పాలక వర్గాలు పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు. దేశంలో ప్రజలకు సమాన అవకాశాలు సమాన హక్కులు లేవన్నారు. అందరికీ కామన్ విద్యా విధానం, అందరికీ వైద్య సౌకర్యం, గుడు, గుడు,గుడ్డ తదితర మౌలిక అవసరాలను ప్రజలకు ప్రభుత్వాలు తీర్చడం లేదన్నారు. అందరికీ అన్ని రకాల సమాన అవకాశాలు వచ్చేవరకు పేదలు ఏకం కావాలని పిలుపు నిచ్చారు. ఆ క్రమంలో సమ సమాజం నిర్మించాలి. దీనికోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దేశంలో రాజకీయ పరిస్థితులను ప్రజలు పసిగట్టి ఓటు వేయాలన్నారు. ప్రగతిశీల శక్తులకు సపోర్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథ టౌన్ నాయకులు సాధిక్, మహిముద్, మంజూర్, రామకృష్ణ, శివాజీ, తాయారు, దేవేందర్, మండల కార్యదర్శి నరసింహ, పీఓ డబ్ల్యూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సునీత ,మంజుల , పట్టణ నాయకులు రాధమ్మ, చంద్రకల, సత్యమ్మ, సలీం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచారం ప్రారంభం

అలంపూర్ :అలంపూర్ నియోజకవర్గ కేంద్రమైన అలంపూర్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారం భించారు. మొదటగా జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను, శాలి పహి ల్యాన్ దర్గాను దర్శించుకున్నారు. అనంతరం పట్టణంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి బైరన్ పల్లి, గుందిమల గ్రామాల్లో ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మొద్దని, అలంపూర్అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అడ్డాకుల రాము, షాలు, ఆసిఫ్, నరసింహ, ఎల్లన్న పాల్గొన్నారు.



ఆర్డీఎస్ నీటిని విడుదల చేయాలని వినతి

ఉండవల్లి : ఆర్డీఎస్ ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరుతూ ఉండవల్లి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్ డీ ఎస్ ఏఈకి బుధవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వర్షాలు కురియక వేసిన పంటలు ఎండిపోతున్నాయని, ఆర్డీఎస్ నీటిని వదిలి ఇబ్బందుల్లో లేకుండా చూడాలని కోరారు. ఈ నెల 11న ఆర్ డీఎస్ సికి ఫిర్యాదు చేస్తే అధికారి చర్యలు తీసుకుంటానే హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు మోక్షం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నీటిని వదిలి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు , సర్పంచులు , ఎంపీటీసీలు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



అన్నీ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

జోగులాంబ గద్వాల : అన్నీ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేటీ దొడ్డి మండలంలోని కె.టీ దొడ్డి మండలంలోని , ఇర్కిచేడు తం డా, వాగుతండా, గువ్వలదిన్నె యర్సన్ దొడ్డి, రంగాపురం, రంగాపురం తండా, ధరూర్ మండలంలోని కొత్తపాలెం తం డాకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయ కులు ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గద్వాల ఎన్నికల ఇంచార్జ్ రాకేష్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, ఈ 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్నదని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో మళ్లీ సీఎం కేసీఆర్‌ని, తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. పార్టీలో చేరినవారిలో మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, వార్డ్ నెంబర్, పిర్య నాయక్ ,శంకర్ నాయక్ రాజు నాయక్ రవి నాయక్ సురేష్ నాయక్, , శంకర్ నాయక్ , వీరేష్ నాయక్ ,రాజు నాయక్ రమేష్ నాయక్ రాజు నాయక్ వెంకటేష్ నాయక్ మోహన్ నాయక్, చిన్న నరసింహులు మాధవ నరసింహులు కిష్టప్ప గోవిందు హనుమంతు, శంకర్‌నాయక్ , బుడ్డా నాయక్ , రాజు నాయక్ వెంకటేష్ నాయక్, బాలు నాయక్, చెన్నై శీను నాయక్, కృష్ణ నాయక్ కృష్ణ నాయక్ , లక్ష్మణ్ నాయక్ , రెడ్డి నాయక్ , సూర్యనాయక్ , సుమన్ నాయక్ , రాము నా యక్, రంగనాయక భాగ్య నాయక్ , భీమ్లా నాయక్, నరసింహ నాయక్, మోహన్ నాయక్ , బాలు నాయక్ మన్యా నాయక్ , పాండు నాయక్, గోపాల్ నాయక్ , హరి నాయక్ , గోవిందు ,హను మంతు, సిద్ధప్ప ,ఆంజనేయులు, అక్కలమ్మ ,బోధమ్మ , వేమారెడ్డి, ఆంజనేయులు, కిష్టప్ప , మల్లయ్య, ఆంజనేయులు , వెంకటేష్, హను మంతు, కురువంతు, సవరప్ప , జగన్నాథ్, కిష్టప్ప వెంకటేష్ ,నరేష్ జంగిలప్ప, జగదీష్, అడివప్ప జయన్న, జగ్గన్న వడ్డతిమ్మప్ప, నరసింహులు అడివప్ప పరుశురాముడు, గోవిందు, పాలెం గోవిందు ,బంగారప్ప, పాపయ్య రాములు హనుమంతు, తిమ్మప్ప, రామయ్య బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజ శేఖర్, సర్పంచ్ జయన్న , వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ సురేష్, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు చక్రధర్ రావు, విక్రమ్ సింహారెడ్డి, శేఖర్, రాజేష్, మున్నే నాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





దేశానికే తెలంగాణ ఆదర్శం

- ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి రెడ్డి



ధరూర్ : దేశానికే తెలంగాణ ఆదర్శం అని, గులాబీ జెండా పేదలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ధరూర్ మండలంలోని పెద్ద పాడు చిన్నపాడు , పాచర్ల గ్రామాలలో బీఆర్ ఎస్ అధినేత సీఎం కేసీఆర్ బలపర్చిన గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి బండ్లజ్యోతి గ్రామాలలో పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఆసరా పింఛన్లు, రైతుబంధు డబ్బుల పెంపుతో పాటు మహిళల కోసం ప్రత్యేక స్కీమ్లు ప్రకటించారాని, అర్హులైన మహిళలకు నెలనెలా జీవన భృతి, అలాగే పేద మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఇంటికి రైతుబీమా తరహా లోనే ఎల్ఐసి ద్వారా రూ.5 లక్షల జీవిత బీమా, ఆసరా పింఛన్లు రూ. 5వేలకు పెంచనున్నట్లు వివరి ంచారు. స్థానిక నాయకుడు బీఆర్ఎస్ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఆశీర్వది ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఈశ్వరయ్య, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, సర్పంచులు విజయభాస్కర్ , ఆంజనేయులు, సవరమ్మ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సర్వారెడ్డి, ప్రభాకర్ గౌడ్ , సురేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి, డీ.ఆర్ శ్రీధర్, విజయ రెడ్డి, శంకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి హనుమంతు రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రంగస్వామి, రాఘవేందర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి,ఆనంద్ రెడ్డి, ఈశ్వర్, మహిళా నాయకురాలు రాధా, రాధమ్మ, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు సంగీత బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ్, ఉపాధ్యక్షులు జాంపల్లి భరత సింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓటర్లుగా నమోదు చేసుకోండి

నారాయణపేటటౌన్ : అర్హులందరూ ఈ నెల 31 వరకు ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని, ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని డీఆర్డీఏ గోపాల్ నాయక్, డీటీసీడీఓ కృష్ణమాచారి, వ్యవసాయాధికారి జాన్ సుధాకర్ అన్నారు. బుధవారం శాసన సభ ఎన్నికల నిర్వహణ పై ప్రెసిడింగ్ ఆఫీసర్స్ ఆఫ్ పోలింగ్ స్టేషన్ పై నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులకు, ఎన్నికల సిబ్బందికి జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు.. శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని నోడల్ అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, సెక్టోరల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, కౌంటింగ్ సూపెర్వైజర్లు, అబ్జర్వర్ల నియామకాల కోసం సరిపడా సిబ్బందిని గుర్తిస్తూ, ర్యాండమైజేషన్ ద్వారా నియామకాలు జరపాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులు నిర్వహించాలని, అవసరమైన సిబ్బందిని రిజర్వులో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. నియోజకవర్గాల వారిగా సరిపడా వాహనాలను సిద్ధం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. అర్హులందరూ ఈ నెల 31 వరకు ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పోలింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా విస్తృత ప్రచార, కళాజాత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అక్రమమద్యం, నగదు, మత్తు పదార్థాలు సరఫరా పై గట్టి నిఘా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి

- అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా మీదుగా సూరత్ నుంచి చెన్నై వరకు వెళుతున్నభారత్ మాల జాతీయ రహదారి భూ బాధిత రైతుల మిగులు సమస్యలను పరిష్కరి ంచాలని జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లాలోని ఐడీఓసీ సమావేశం హాల్‌లో ఆరు వరుసల జాతీయ రహదారి కోసం భూమి కోల్పోయిన రైతుల సమస్యలపై, ఎన్ హెచ్ ఏ ఐ అథారిటీ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ మాట్లా డారు. భారత మాల జాతీయ రహదారి భూసేకరణలో భూములు కోల్పో యిన జిల్లాలోని రాజోళి, వడ్డేపల్లి, గట్టు, అయిజ మండలాల రైతుల సమస్యలను అదనపు కలెక్టర్, నేషనల్ హైవే ఆథారిటీ ఆఫ్ ఇండియా అధికారుల సమక్షంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సూరత్ నుంచి చెన్నై వరకు వెళుతున్న భారత మాల మొదటి దశ జాతీయ రహదారి జిల్లాలో 53 కిలోమీటర్ల మేర.. ఆరు వరుసలతో వెళుతోందని, దీంతో భూముల ధరలు పెరగడంతో పాటు, ఎకనామిక్ కారిడార్(వాణిజ్య సముదాయాలు) , మల్టి జోన్ కేంద్రాలు జిల్లాలో అభివృద్ధి చెందుతాయని అన్నారు.. జిల్లాలోని జాతీయ రహదారి పొడవున 150 ఓవర్ బ్రిడ్జీలు, 300 వాటర్ పైప్‌లైన్‌ల నిర్మాణం జరుగుతోందని పేర్కొన్నారు. జాతీయ రహదారికి మట్టి తరలించే వాహనాల కారణంగా దుమ్ము దూళి రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టాలని తెలిపారు. జాతీయ రహదారి పొడ వున భూమి కోల్పోయిన రైతుల సౌకర్యార్థం కిలోమీటర్‌కు మూడు చొప్పున బ్రిడ్జీ ల నిర్మాణం జరుగుతోందని, దీని వల్ల సాగు నీరు ఎక్కడా ఆగకుండా రైతుల పొలాలకు అందుతుందన్నారు. గ్రామ, మండలసర్వే ప్రకారం రైతులు పొలాల్లోకి వెళ్లడానికి రహదారుల నిర్మాణం జరుగుతోందని, రైతు లకు ఏదైన సమస్యలుంటే తహసీల్దార్, జిల్లా సర్వే ,భూ రికార్డుల అధికా రులతో సంప్రదించి సమస్యల ను తెలి యజేస్తే పరిష్కరిస్తామన్నారు.ఈ సమావేశంలో ఎస్ డీసీ సుబ్రహ్మణ్యం, ఏవో భద్రప్ప, జిల్లా సర్వే, భూ రికార్డుల అధికారి రాంచందర్, బాబు టెక్నికల్ మేనేజర్, యోగేష్ తిలక్ ప్రాజెక్ట్ డైరెక్టర్, అన్ని మండలాల తహసీల్దార్‌లు, సర్వేయర్లు, సంబందిత అధికారులు వివిధ మండలాల భూ బాధిత రైతులు పాల్గొన్నారు.

లలితాదేవిగా వాసవీమాత

మల్దకల్ : శరన్నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా మండల కేంద్రంలో వెలిసిన వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నాలుగవ రోజు బుధ వారం అమ్మవారిని లలితా దేవిగా అలంకరణలో అమ్మవారు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహి ంచారు. బుధవారం నిర్వహించిన పూజ దాతలు నరహరి సూరిబాబు మల్దకల్, ఇల్లూరు సత్యనారాయణ ఎల్కూరు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మెడికల్ ఏజెన్సీ గద్వాల, శ్రీ వెంకట విశ్వేశ్వర మెడికల్ ఏజెన్సీ గద్వాల వారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా ఆర్యవైశ్య సంఘం స భ్యులు అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, మండల అధ్యక్షులు మద్దెల బండ నాగరాజు, వాసవి సేవా సమితి అధ్యక్షులు మనసాని నాగరాజు, నరహరి వెంకటేశ్వర్లు, ప్రవీణ్,నరేందర్, రామకృష్ణ భక్తులు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం కుంకుమార్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో ..

గట్టు : బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. బతుకు నేర్పిన బంగారు అమ్మ ఉయ్యాలో.. అంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పీ. శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యా ర్థులు సంప్రదాయక దుస్తులు ధరించి, ఆటపాటలతో అలరించారు. ఊరు -వాడ, పల్లె -పట్నం ,స్కూలు- కాలేజీల్లో , అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు ఆటపాటలతో ఘనంగా జరుపుకోవడం హర్షణీమని అన్నారు. ఈ కార్యక్రమంలోఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, అధ్యాపకులు రాజగోపాల్, శ్యాంసుందర్, మ హేష్ ,రాధిక ,రంగస్వామి, శ్రీజ, భరత్ కుమార్ ,అంజి, శేఖర్, విష్ణు ,మరియు గోపాల్,రమేష్ మోహన్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





గొర్లఖాన్ దొడ్డిలో..

మండలంలోని గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణాన్ని కాపాడుకుందాం.. మహిళా హక్కుల కోసం పోరాడుదామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జమున , అరుణ, గోవిందమ్మా, సుజాత, ఇందు, సరోజ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



ధరూర్ : మండలంలోని సోంపురం, ర్యాలం పాడు,రేవులపల్లి (డ్యాం), కేటిదొడ్డి మండలం కోండపురం,మైలగడ్డ,గువ్వలదిన్నె తూర్పు తండా, పాగుంట, మల్దకల్ మండలం కుర్తిర్వాల్ చెరువు, బుర్దిపాడు, గట్టు మండల బోయలగుడ్డెం, చాగదొణ, గద్వాల మండలం తెలుగోనిపల్లి, లత్తిపురం గ్రామాల నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచులు, వివిధ స్థాయిల తాజా మాజీ నాయకులు గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో దాదాపు 1000మంది జెడ్పీ చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి అభ్యర్థి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీలు 10 సంవత్సరాల అధికారం ప్రజలు ఇస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను అ మలు చేయడంలో విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తను అధికార పార్టీలో ఉండి ప్రజలకు అభివృద్ధి చేయాలేననే కాంగ్రెస్ పార్టీలో చేరి గద్వాల నియోజకవర్గ అభ్యర్థిగా బడుగు బలహీన వర్గాల బిడ్డగా అవకాశం వచ్చినందుకు వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున చేరుతున్నారన్నారు. ప్రజలందరి మద్దతుతో ఎమ్మెల్యేగా గెలుపొంది..వెనుకబడిన వర్గాల ప్రజలకు సేవా చేసుకుంటాన్నాని, కాంగ్రెస్‌కు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే కేటిదొడ్డి మండలంలోని పాగుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డ్ మెంబర్లు మహేష్ గౌడ్, సరిత రంగస్వామి, కిష్టప్పలు సోమశేఖర్ రెడ్డి, తిమ్మరెడ్డి, మహానంది రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మాచర్ల వెంకటస్వామి గౌడ్, గౌస్, శ్రీనివాస్ గౌడ్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, అల్వాల రాజశేఖరరెడ్డి, కృష్ణమూర్తి,సోమశేఖర్ రెడ్డి,తిమ్మరెడ్డి,మహానంది రెడ్డి,పద్మరెడ్డి, నందిన్నె ఆంజనేయులు ఉన్నారు

గట్టు : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో గట్టు మండల గొర్లఖాన్‌దొడ్డి గ్రామానికి చెందిన హనుమంతు , జాతీయ కాంగ్రెస్ కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు. ఈ కార్యక్రమంలో కేకేసి గట్టు మండల అధ్యక్షుడు వీరేష్ గౌడ్, గురుస్వామి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

